మినీ మేడారం జాతరలకు సర్వం సిద్ధం

- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి
- నేడు సారలమ్మ, రేపు సమ్మక్క ఆగమనం

ఆత్మకూరు, ఫిబ్రవరి 20 : వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని మినీ మేడారం జాతరలకు సర్వం సిద్ధమైంది. ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ సమ్మక్క, సారలమ్మ జాతరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం 15 రోజుల నుంచి ముందస్తు ప్రణాళికతోనే అన్ని శాఖల అధికారులు, పూజారులు సమన్వయంతో ముమ్మరంగా పనులు చేపట్టారు. మేడారం జాతర తరహాలోనే మినీ మేడారంగా ప్రసిద్ధిగాంచిన అగ్రంపహాడ్ జాతర బుధవారం నుంచి 24 వరకు కొనసాగనున్నది. గత జాతర కంటే ఈసారి ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనాలు వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేశారు. మంగళవారం అగ్రంపహాడ్ జాతరలో వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమీక్షించారు. అలాగే, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆర్డీవో శ్రీనివాస్, పరకాల ఏసీపీ కిశోర్ కుమార్, జాతర కమిటీ చైర్మన్ శీలం రమేశ్, ఈవో శేషగిరి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డి, సీఐలు సంతోష్, రవిరాజు, రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పీ విజయ్‌చందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, డీఎంహెచ్‌వో మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మద్ది మేడారంలో..

నల్లబెల్లి : సమ్మక్క-సారలమ్మ జాతరకు మల్లెపూల గుట్ట మద్ది మేడారం ప్రాంగణం ముస్తాబైంది. తహసీల్దార్ రాజేశ్ పర్యవేక్షణలో సంబంధిత అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది జాతరకు 50 వేలకు పైగా భక్తులు రానున్న నేపథ్యంలో రూ.15 లక్షలతో రోడ్ల పునరుద్ధరణ, రూ.7 లక్షలతో తాగునీటి వసతి, మరుగుదొడ్లు, స్నానఘట్టాల నిర్మాణాలు,

ఆత్మకూరు : అగ్రంపహాడ్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

చేతిపంపుల పునరుద్దరణ, కలెక్టర్ ప్రావీణ్య ప్రత్యేక చొరవతో రూ.3 లక్షల వ్యయంతో విద్యుత్ ఏర్పాట్లు చేశారు. బుధవారం ఆలయ ప్రధాన పూజారి దురిశెట్టి సమ్మయ్య నేతృత్వంలో కంకవనం తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠించనున్నారు. అలాగే, సారలమ్మను గద్దెపై ప్రతిష్ఠిస్తారు. గురువారం పూజారి దురిశెట్టి నాగరాజు పోలీస్ బందోబస్తు మధ్య చిలుకలగట్టు నుంచి సాయంత్రం 4 గంటల సమయంలో సమ్మక్కను తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠించనున్నారు. ఏసీపీ కిరణ్‌కుమార్, సీఐ శ్రీనివాస్, ఎస్సై నైనాల నగేశ్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ నర్సంపేట డిపో నుంచి మద్ది మేడారం జాతరకు రుద్రగూడెం మీదుగా ప్రత్యేక బస్సులు నడపనున్నారు. కాగా, నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్ సంబంధిత అధికారులతో మంగళవారం జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. అలాగే గద్దెల వద్ద పూజలు నిర్వహించారు. తహసీల్దార్ రాజేశ్, సీఐ శ్రీనివాస్, ఇరిగేషన్ డీఈ రవి, పీఆర్ ఏఈ సత్యనారాయణ, ఏఈఈ పవిత్ర, విద్యుత్ ఏఈ పెద్ది రవళి, ఎస్సై నగేశ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

జోగంపల్లిలో..

శాయంపేట : జోగంపల్లి జాతరకు అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవార్ల గద్దెలకు రంగులు వేసి ముస్తాబు చేశారు. రూ.3.50లక్షలతో తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీటి వసతి కల్పించారు. 1991 నుంచి ఇక్కడ జాతర వైభవంగా జరుగుతోంది. బుధవారం సారలమ్మ, 22న పగిడిద్దరాజు, సమ్మక్క తల్లి గద్దెలకు చేరనున్నారు. 23న భక్తులకు దర్శనమిస్తారు. పరకాల, హనుమకొండ, కొప్పుల, రాజక్కపల్లి, శాయంపేట చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించనున్నారు. 24న అమ్మవార్లు తిరిగి వన ప్రవేశం చేయడంతో జాతర ముగుస్తుంది. కాగా, జోగంపల్లి జాతరలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మంగళవారం తహసీల్దార్ సుభాషిణి ప్రారంభించారు. అనంతరం అమ్మవార్ల గద్దెలను సందర్శించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో రంజిత్, జాతర చైర్మన్ అబ్బు ప్రకాశ్ రెడ్డి, కోశాధికారి అమ్మ అశోక్, చంద్రారెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నడికూడ మండలంలో..

నడికూడ : మండలంలోని కంఠాత్మకూర్, పులిగిల్ల గ్రామాల్లో సమ్మక్క-సారలమ్మ జాతరను బుధవారం ప్రారంభించనున్నట్లు జాతర కమిటీ తెలిపింది. రెండేళ్లకోసారి వచ్చే ఈ జాతరకు వివిధ గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకోనున్నారు. భక్తులకు కావాల్సిన తాగునీటి సౌకర్యం, ఇతర ఏర్పాట్లు చేసినట్లు కమిటీ బాధ్యులు తెలిపారు.

ఆత్మీయ వీడ్కోలులో పాల్గొన్న పెద్ది స్వప్న, బీఆర్‌ఎస్ నాయకులు

సర్పంచ్‌ల సేవలు ఎనలేనివి

జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న

నల్లబెల్లి, ఫిబ్రవరి 20: గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు, అధికారుల సేవలు ఎనలేనివని జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న అన్నారు. పదవీ కాలం ముగించుకున్న సర్పంచ్‌లతోపాటు బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో విజయ్‌కుమార్‌కు ఎంపీపీ ఊడుగుల సునీత ఆధ్వర్యంలో రాంపూర్‌లో మంగళవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెద్ది స్వప్న హాజరై మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం గ్రామాల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు విడుదల చేసిందన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సూచనలతో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. సర్పంచ్‌లు పదవీ కాలం ముగిసినా గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం సర్పంచ్‌లతోపాటు బదిలీ అయిన ఎంపీడీవో విజయ్‌కుమార్‌కు, విధుల్లో చేరిన ఎంపీడీవో గుండ నర్సింహమూర్తికి జ్ఞాపికలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్, ఇరిగేషన్ డీఈ రవి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మండల మాజీ కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, వైస్ ఎంపీపీ గందె శ్రీలత, నాయకులు పాలెపు రాజేశ్వర్‌రావు, గందె శ్రీనివాస్‌గుప్తా, ఏవో పరమేశ్వర్, పీఆర్ ఏఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

కమిటీ సభ్యులతో శిక్షణ మేనేజర్ రాజమౌళి

గంగదేవిపల్లిని సందర్శించిన అనంతపురం వాసులు

గీసుగొండ, ఫిబ్రవరి 20 : జాతీయ ఆదర్శ గ్రామ గంగదేవిపల్లిని ఏపీలోని అనంతపురం జిల్లాలోని రాయలసీమ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సభ్యులు మంగళవారం సందర్శించారు. గ్రామంలో పర్యటించి, అభివృద్ధిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి గ్రామాభివృద్ధిని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామ జ్యోతి కార్యక్రమం ప్రారంభించి, రూ.10 కోట్ల నిధులు కేటాయించడంతో గ్రామం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించినట్లు వివరించారు. కార్యక్రమంలో వివిధ కమిటీ సభ్యులు అశోక్, సుశీల, సరోజన పాల్గొన్నారు.

రసాభాసగా అమ్మవారిపేట జాతర సమీక్ష

మడికొండ, ఫిబ్రవరి 20: అమ్మవారిపేట సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లపై వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మంగళవారం ఏర్పాటు చేసిన సమీక్ష రసాభాసగా సాగింది. మున్సిపల్ కార్పొరేషన్ నుంచి జాతర నిర్వహణకు రూ. 10 లక్షలు కేటాయించగా, రూ. 3 లక్షలు మాత్రమే మంజూరయ్యాయని మాజీ ఎంపీటీసీ చింత ప్రకాశ్ నిలదీశారు. బుధవారం జాతర ప్రారంభం కానున్నందున పూర్తిస్థాయిలో ఏర్పాట్లు, వసతులు కల్పించలేదని జాతర కమిటీ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 2 లక్షల మంది భక్తులు హాజరయ్యే ఈ జాతరలో అధికారులు కేవలం మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేశారని, వృద్ధులు, దివ్యాంగులకు ఎలాంటి సౌకర్యం కల్పించలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. జాతర నోడల్ అధికారి, అదనపు కమిషనర్ రషీద్ స్పందించి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. గత జాతరలో రంగశాయిపేట-అమ్మవారిపేట రహదారి నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు కాగా నేటికీ పూర్తి కాలేదని, గద్దెల వద్దకు అమ్మవార్లను తీసుకొచ్చే రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని, పూజారులకు ఇబ్బంది కలుగకుండా వెంటనే మట్టి పోయించాలని పలువురు కోరారు. జాతర సమయంలో ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయాలని నిర్వాహకులు కోరారు.

సమీక్షిస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. త్వరలోనే తిమ్మాపూర్, అమ్మవారిపేట మీదుగా బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. సమీక్షలో ఈవో కమల, కార్పొరేటర్ జలగం అనిత, తహసీల్దార్ బావుసింగ్, ఆర్‌ఐలు సురేందర్‌రెడ్డి, దశరథ రామిరెడ్డి, మాజీ కార్పొరేటర్ రాజుయాదవ్, దాసి రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిపేట జాతర విజయవంతం చేయాలి

కరీమాబాద్ : అమ్మవారిపేట సమ్మక్క-సారలమ్మ జాతరను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. ఉర్సులోని కుమ్మర భవనంలో వరంగల్ జిల్లా కుమ్మరుల సంఘం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో దాసి రాందేవ్, బైరి నాగరాజు, బైరి హరినాథ్, ఏ కుమారస్వామి, ఏ రామ్మూర్తి, మంతెన సునీత, చింత ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

భీష్మ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న గంగపుత్ర సొసైటీ ప్రతినిధులు

ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు

వరంగల్, ఫిబ్రవరి 20 : గంగపుత్ర హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి పర్వదిన వేడుకలు మంగళవారం నిర్వహించారు. హనుమకొండలోని సొసైటీ కార్యాలయంలో యోగా గురువు రాంనారాయణ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విష్ణు సహస్ర నామ పారాయణ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు డోలి రాజలింగం, ఉపాధ్యక్షుడు పాక వీరస్వామి, కార్యదర్శి పారిపెల్లి రాజేంద్రకుమార్, డైరెక్టర్లు పాక రాంచందర్, ఎలుగు వెంకటేశ్వర్లు, డోలి మొగిళి, మద్దెర్ల రామ్మూర్తి, బయ్య అనిల్, శ్యాం, గోపు దేశాయి, గోపు సూర్యనారాయణ, పొక్కుల సరోజన, కోదిరిపాక లక్ష్మీనారాయణ, నాగుల సదానందం, శ్రీనివాస్, అనిల్ , విజయ్, నరేశ్ పాల్గొన్నారు.

APGVB
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
హెడ్ ఆఫీస్: వరంగల్ ప్రాంతీయ కార్యాలయం: వరంగల్

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ క్రింద చూపబడిన ఖాతాదారులు మా శాఖలలో తమ బంగారు ఆభరణముల హామీపై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది: 28.02.2024 మ॥ 3 గం॥ల నుండి 4 గం॥ల వరకు** ఆయా శాఖలలో బహిరంగ వేలం వేయబడును.

బంగారు ఆభరణముల వేలం మరియు వివరములు

శాఖా పేరు	ఖాతా నెంబరు	ఋణగ్రహీత పేరు
నల్లబెల్లి	73197642906	పప్పు సుధాకర్, ఇం.నెం. 1-88, నల్లబెల్లి, వరంగల్
నల్లబెల్లి	73198035911	బొద్దుల సమ్మయ్య, ఇం.నెం. 5-65, నల్లబెల్లి, వరంగల్
రేగొండ	73198480419	గుండెబోయిన శంకర్, ఇం.నెం. 2-167, లింగాల, రేగొండ, భూపాలపల్లి
రేగొండ	73199242043	గుమ్మడి రాజమ్మ, ఇం.నెం. 1-42, రేగొండ, భూపాలపల్లి
హంటర్ రోడ్, కొత్త క్యాంపేట్	73196301885	మార్తా రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, వరంగల్
హంటర్ రోడ్, కొత్త క్యాంపేట్	73198079528	మార్తా రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, వరంగల్
హంటర్ రోడ్, కొత్త క్యాంపేట్	73205049066	మార్తా రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, వరంగల్
హనుమకొండ	73198100697	సదువల అనిత, ఇం.నెం. 3-189/1, సంగెం, వరంగల్
హనుమకొండ	73206263147	సదువల అనిత, ఇం.నెం. 3-189/1, సంగెం, వరంగల్
నెక్కొండ	73198194734	పాడిల్లా మౌనిక, ఇం.నెం. 2-164, సాయి రెడ్డి పల్లి, వరంగల్
నెక్కొండ	73197839935	బడావత్ రజిత, 4-45 రెగులతాండ, రెడ్లవాడ, వరంగల్
గార్ల	73195039431	తిప్పరపు రుతు, ఇం.నెం. 1-15, కొత్త పోచారం, గార్ల

షరతులు: 1) ఖాతాదారుల్లో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగివచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) తాకట్టుదారు ఇదే చివరి నోటీసుగా భావించి బకాయిలు చెల్లించగలరు, తదుపరి ఆక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలం నందు పాల్గొనదలచినవారు PAN కాపీతో EMD క్రింద **రూ.10,000/-లు తేది: 28.02.2024 ఉ॥ 10 గం॥ల నుండి 11:30 ని॥లలోపు** పైన తెలిపిన ఆయా శాఖలలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) హెచ్చు పాటదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణం లేకుండా వేలం రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకు వారికి అధికారము కలదు. 7) వివరములకు ఆయా శాఖాధిపతులను బ్యాంకు పని వేళలలో సంప్రదించగలరు.

తేది: 20.02.2024 సం/- రీజినల్ మేనేజర్

కాజీపేట అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే నాయిని

కాజీపేట, ఫిబ్రవరి 20 : పశ్చిమ నియోజకవర్గంలోని కాజీపేటను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట 47, 62 డివిజన్లలోని పలు కాలనీల్లో అధికారులతో కలిసి ఆయన మంగళవారం పర్యటించారు. కాలనీల్లో తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 47వ డివిజన్ బోడగుట్టలో ఇటీవల అనారోగ్యానికి గురైన విద్యార్థి ల్యాదెల్ల అభిరాంను పరామర్శించారు. చికిత్స నిమిత్తం రూ.2.50లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బాధితుడి తండ్రి ల్యాదెల్ల రాజుకు అందజేశారు. అనంతరం 62వ డివిజన్ ఎస్సీ కాలనీలో పర్యటించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలీ, తహసీల్దార్ బావ్‌సింగ్, ఆర్ఐ సురేందర్, మాజీ కార్పొరేటర్లు సదానందం, అబూబక్కర్, అశోక్, గుంటి కుమార్ పాల్గొన్నారు.

హైవేపై సీసీ కెమెరాలు, సూచిక బోర్డులు

శాయంపేట/దామెర/వర్ధన్నపేట, ఫిబ్రవరి 20 : మేడారం జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వెళ్తున్న వాహనాలను గమనిస్తూ ప్రమాదాల నివారణకు మండలంలోని మాందారిపేట జాతీయ రహదారిపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. అలాగే మాందారిపేట వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. కాగా, మేడారం వెళ్లే వాహనాల రద్దీ దృష్ట్యా వరంగల్ -భూపాలపట్నం జాతీయ రహదారిపై వాహనాలను నిలుపవద్దని దామెర ఎస్సై కొంక అశోక్ సూచించారు. అలాగే, వర్ధన్నపేటలో కూడా ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో రహదారి పక్కన సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు.

లైబ్రరీలో వసతులు కల్పించాలి

ఆత్మకూరు, ఫిబ్రవరి 20 : పరకాలలో శిథిలావస్థకు చేరిన గ్రంథాలయాన్ని పునరుద్ధరించి, వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు వసతులు కల్పించాలని పలువురు నిరుద్యోగులు స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని కలిసి మంగళవారం వినతి పత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే గ్రంథాలయాన్ని సందర్శించి, లైబ్రేరియన్ విశ్వనాథ్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వెంటనే పీఆర్ ఏఈకి ఫోన్ చేసి నివేదిక తయారు చేయాలని ఆదేశించారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్ పట్టివేత

ఐనవోలు/భీమదేవరపల్లి, ఫిబ్రవరి 20: జఫర్‌గఢ్ మండలం కునూరులోని ఆకేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను వనమాలకనపర్తిలో పట్టుకున్నట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు. అలాగే, హుజూరాబాద్ నుంచి వంగరకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకుని డ్రైవర్ దారంగుల శ్రీకాంత్, ఓనర్ రాకేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పార్లమెంట్ ఎన్నికలపై సన్నాహక సమావేశం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 20 : రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో నోడల్ కమిటీని ఏర్పాటు చేయగా మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొని ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది వివరాల ఆన్‌లైన్, వారికి ట్రైనింగ్, ఓటింగ్ శాతం పెంచడం, ఫిర్యాదుల సెంటర్ ఏర్పాటు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మహేందర్ జీ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో 16 మంది నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. డీఆర్వో వైవీ గణేశ్, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ బారి, జడ్పీ సీఈవో విద్యాలత, డిప్యూటీ సీఈవో రవి, డీటీసీ శ్రీనివాస్, ఆర్‌అండ్‌బీ డీఈఈ సురేశ్ బాబు, సీపీవో సత్యనారాయణరెడ్డి, అగ్రికల్చర్ జేడీ రవీందర్‌సింగ్, మైనింగ్ ఏడీ నర్సిరెడ్డి, స్వీప్ నోడల్ ఆఫీసర్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

‘సీఎం రేవంత్‌వి విద్యార్థి వ్యతిరేక విధానాలు’

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 20 : సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాడని ఏబీవీపీ వరంగల్ విభాగ్ కన్వీనర్ ఐతే నిఖిల్, జిల్లా కన్వీనర్ ఆరేపల్లి సుజిత్ అన్నారు. ప్రభుత్వం వచ్చి మూడు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయలేదని ఆరోపించారు. హనుమకొండ కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లె అరుణ్, నమిత, జోనల్ ఇన్‌చార్జి శ్రవణ్‌కుమార్, గాంధీ, రోహిత్, సాయి, ప్రకాశ్, రేవంత్, అభిరామ్, భరత్, సర్దార్ పాల్గొన్నారు.

ప్రణాళికతో పరీక్షలకు సన్నద్ధం కావాలి

హనుమకొండ సిటీ, ఫిబ్రవరి 20 : విద్యార్థులు ప్రణాళికతో పరీక్షలకు సన్నద్ధమై, అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఏసీపీ మూల జితేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. వడుప్సా ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం అంబేద్కర్ భవన్‌లో ఓరియంటేషన్ తరగతులను నిర్వహించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న వడుప్సాను అభినందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ డీఈవో విద్యాసాగర్, అధ్యక్షుడు వర్ధమాన్ జనార్దన్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కార్యదర్శి శంకర్, ముఖ్య సలహాదారుడు షణ్ముఖచారి, ఓరియంటేషన్ ప్రోగ్రాం కన్వీనర్లు బుచ్చిబాబు, వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి

ఖిలా వరంగల్, ఫిబ్రవరి 20: గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఈ నెల 24న ఉన్నందున ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఈవో అబ్దుల్ హమీద్ అన్నారు. వరంగల్ కలెక్టరేట్‌లో మంగళవారం ఆయన వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల జాబితాపై అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణితో కలిసి సమీక్షించారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఈ నెల 24 నుంచి వచ్చే నెల 14 వరకు పెండింగ్ అభ్యంతరాలుగా నమోదు చేసుకోవాలన్నారు. అభ్యంతరాలపై సమీక్షించిన అనంతరం ఫైనల్ పబ్లికేషన్ ఏప్రిల్ 4న ఉంటుందన్నారు.

వేం నరేందర్‌రెడ్డిని కలిసిన డీసీసీబీ చైర్మన్

సుబేదారి, ఫిబ్రవరి 20 : మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియామకమైన సందర్భంగా వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లో నరేందర్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బ్యాంకు పురోగతి, రైతులకు అందిస్తున్న సేవలను నరేందర్‌రెడ్డికి వివరించారు.

నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న రవీందర్‌రావు

సైన్స్ టాలెంట్ విజేతలు వీరే..

గిర్మాజీపేట, ఫిబ్రవరి 20: విద్యా శాఖ ఆధ్వర్యంలో ఫిజిక్స్, బయాలజీ టీచర్ల ఫోరం వరంగల్ జిల్లా శాఖ మంగళవారం స్టేషన్‌రోడ్‌లోని కృష్ణాకాలనీ హైస్కూల్‌లో జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించింది. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన గౌతమ్, విష్ణువర్ధన్‌సింగ్ ఈ నెల 24న రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారని జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ వెల్లడించారు. అలాగే, జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌లో ముదాసిర్, సిరిచందన, జశ్వంత్, తేజస్వి ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినట్లు డీఎస్‌వో తెలిపారు. విజేతలకు డీఎస్‌వో శ్రీనివాస్, కృష్ణాకాలనీ పాఠశాల హెచ్‌ఎం గంప అశోక్‌కుమార్ ప్రశంసాపత్రాలు, షీల్డులు అందజేశారు. కార్యక్రమంలో సైన్స్ ఫోరం బాధ్యులు, రిసోర్స్ పర్సన్స్ కిరణ్, సందీప్, అనంతగిరి, కృష్ణ, వేణు, ధనలక్ష్మి, రమేశ్, విశ్వేశ్వర్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరి మృతి

రాయపర్తి, ఫిబ్రవరి 20: ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొట్టగా ఒకరు మృతి చెందిన ఘటన మండల కేంద్రం శివారులో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గూడెల్లి శ్రీనివాస్(45) తన ఆటోలో మేడారం భక్తులను తీసుకెళ్లి వర్ధన్నపేట బస్టాండ్‌లో దింపి ఇంటికి బయల్దేరాడు. ఈ క్రమంలో తొర్రూరు నుంచి వరంగల్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు, ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ఆటో రెండు ముక్కలై శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

దస్తావేజులు పోయినవి

★శ్రీ పొన్నం మహేష్, తండ్రి: పొన్నం కుమారస్వామి, నివాసం: వర్ధన్నపేట, మండలం వర్ధన్నపేట, జిల్లా: వరంగల్ గారికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ దస్తావేజులు 01-02-2024 రోజున ఇల్లు మార్పిడి చేస్తున్న తరుణంలో బీరువా, ఇంటి సామానులు తరలిస్తున్న క్రమంలో పోయినవి. దస్తావేజు నెం. 15361/2021. కావున ఎవరికైనా దొరికితే తమకు అప్పగించగలరని మనవి చేస్తున్నాం. సెల్: 9059403582 కు సమాచారం ఇవ్వగలరని కోరుతున్నాం.
NTW-00

CHANGE OF NAME

★I, JUVERIA GOUHAR, W/o. MOHAMMED ZAKIUDDIN, R/o. H.No. 7-8-103/1, Machili Bazar, Hanamkonda, Warangal, Hanumakonda-506001, T.S., India. I have changed my name to JUVERIA GOUHER and solemnly declare.
NTW-00

PLOT FOR SALE

★భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్‌లో KTK-8 ఇంక్లైన్ రోడ్డుకు 450 చ.గ.ల కమర్షియల్ ప్లాట్ అమ్మబడును. ఆసక్తి గల వారు సంప్ర. సెల్ నెం. 7815846353.
NTW-321425

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

చెరువుల సమాచారం అందజేత

కాశీబుగ్గ, ఫిబ్రవరి 20: గ్రేటర్ వరంగల్ పరిధిలోని చెరువులు, నాలాల సమాచారాన్ని కార్పొరేషన్ సిటీ ప్లానర్ బీ వెంకన్న వినియోగదారుల మండలి రాష్ట్ర కమిటీకి మంగళవారం అందజేశారు. 2021 ఆగస్టులో కమిషనర్, కలెక్టర్‌గా ఉన్న పీ ప్రావీణ్య చెరువులు, నాలాలు, ఎఫ్‌టీఎల్ పరిధి, కబ్జా ఏరియా, అనుమతిలేని గృహాల సంఖ్య, మునిగిపోయిన ఇండ్ల సంఖ్య, చేపట్టాల్సిన చర్యల వివరాలతో కూడిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసినట్లు సంగరాజు చక్రపాణి తెలిపారు. సమాచార హక్కు-2005 పరిధిలో వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, సీసీఐ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్, హైకోర్టు న్యాయవాది వలుపదాసు రాజు ఆధ్వర్యంలో కార్పొరేషన్ పరిధిలో ముంపునకు గురవుతున్న 50 చెరువులు, నాలాల వల్ల ఎంత వరకు, ఎవరెవరికీ ఎంత నష్టం జరుగుతున్నదో ఆ వివరాలను అందజేసినట్లు తెలిపారు. న్యాయపరమైన చర్యలకు లోకాయుక్త కోర్టులో విచారణకు మార్గం సుగమం అవుతున్నదని తెలిపారు. సిటీ ప్లానర్‌ను కలిసిన వారిలో నల్లా రాజేందర్, రావుల రంజిత్‌కుమార్, మేడిపల్లి సావిత్రి, ఎర్ర అశోక్ ఉన్నారు.

వివరాలు అందిస్తున్న సిటీ ప్లానర్ వెంకన్న

జగన్మోహన్‌రావును సన్మానిస్తున్న సభ్యులు

టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జగన్మోహన్‌రావు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 20 : తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(టీజీవో) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నమనేని జగన్మోహన్‌రావు ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన టీజీవో రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా నియమించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్ రవి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. అసోసియేషన్ బైలా ప్రకారంగా ఏడు పోస్టులకు ఎన్నికలు నిర్వహించారు. అందులో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వరంగల్ జిల్లాకు చెందిన జగన్మోహన్‌రావు ఎన్నికయ్యారు. ఆయన ప్రస్తుతం సహకార శాఖలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ హోదాలో పనిచేస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీవో అసోసియేషన్ కోఆర్డినేటర్‌గా ఉన్నారు. అలాగే, తెలంగాణ సహకార శాఖ అధికారుల సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. 30 ఏళ్ల నుంచి వివిధ హోదాల్లో ఉద్యోగ సంఘాల నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశారు. తెలంగాణ సహకార ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా 2010 నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన వివిధ ఆందోళన కార్యక్రమాల్లో కీలక భూమిక పోషించారు. తెలంగాణ జేఏసీ నాయకులు ప్రొఫెసర్ కోదండరామ్, స్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దేవీప్రసాద్ నాయకత్వంలో హైదరాబాద్, ఢిల్లీల్లో జరిగిన వివిధ ఆందోళన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో వివిధ శాఖల గెజిటెడ్ అధికారులకు అందుబాటులో ఉంటూ ప్రత్యేక స్థానం ఏర్పర్చుకున్నారు. కాగా, జగన్మోహన్‌రావు ఎన్నికపై ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంప్లాయీస్ జేఏసీ మాజీ చైర్మన్ పరిటాల సుబ్బారావు, టీజీవో జిల్లా మాజీ అధ్యక్షుడు పుల్లూరి సుధాకర్, టీఎస్‌పీఎస్సీ మాజీ సభ్యుడు కారం రవీందర్‌రెడ్డి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, హనుమకొండ జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కిరణ్‌కుమార్‌గౌడ్, కోలా రాజేశ్, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, మహబూబాబాద్ కార్యదర్శి రఫీ, జనగామ కార్యదర్శి కొర్నేలియాస్, అన్వర్ హుస్సేన్, చంద్రశేఖర్, రాజేశ్ కుమార్, ఆసనాల శ్రీనివాస్, సాయిరాజ్, ప్రభాకర్, నాగ నారాయణ, ఈగ వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి అభినందనలు తెలిపారు.

డిజిటలైజేషన్‌తో అభివృద్ధి జరగాలి

కేయూ వీసీ తాటికొండ రమేశ్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 20 : డిజిటలైజేషన్‌తో మానవ అభివృద్ధి జరగాలని కేయూ వైస్ చాన్స్‌లర్ తాటికొండ రమేశ్ అన్నారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, కేయూ ఎడ్యుకేషన్ విభాగాలు సంయుక్తంగా కేయూలో ‘ది ఇంపాక్ట్ ఆఫ్ డిజిటలైజేషన్ ఆన్ సోషియో-ఎకనామిక్ కండిషన్స్ ఇన్ తెలంగాణ, ఏ క్రిటికల్ సర్వే ఆఫ్ సెలెక్టెడ్ ఏరియాస్’ అనే అంశంపై మంగళవారం సదస్సు నిర్వహించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఎడ్యుకేషన్ విభాగం ఆచార్యులు డాక్టర్ రావుల కృష్ణయ్య, కేయూ ఎడ్యుకేషన్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ రణధీర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా వీసీ రమేశ్ పాల్గొని మాట్లాడారు. ప్రపంచానికి విజ్ఞానం అందించిన దేశం భారతదేశం అని అన్నారు. డిజిటల్‌గా కూడా శరవేగంగా దేశం ముందుకు వెళ్తుందన్నారు. యువత డిజిటల్ అక్షరాస్యతలో చాలా ముందు ఉన్నారని, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విప్లవం ఒక సమస్య కాకూడదు, వినాశకారిగా ఉండకూడదన్నారు. లోటుపాట్లు అధిగమించాలని, డిజిటల్ టెక్నాలజీ వినియోగం మన ప్రజ్ఞతో ఆధారపడి ఉంటుందన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్య జేవీ మధుసూదన్, రిజిస్ట్రార్ ఆచార్య పీ మల్లారెడ్డి, ఎడ్యుకేషన్ విభాగ డీన్ ఆచార్య రామనాథ కిషన్, విశ్రాంత ఆచార్యులు ఆచార్య డీ రాజేంద్రప్రసాద్, రెండు యూనివర్సిటీల పరిశోధక విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న వీసీ తాటికొండ రమేశ్